

గుంటిపల్లి మధుసూదన్‌రావు కుటుంబానికి లడ్డూ అందజేసి సన్మానిస్తున్న కాలనీ అసోసియేషన్ సభ్యులు

రూ.3,11,116 పలికిన రాక్‌టౌన్ లడ్డూ

మన్సూరాబాద్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ రాక్ టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన గణనాథుడి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో కాలనీలోని రాక్ టౌన్ రాజ్‌మహల్ అపార్ట్‌మెంట్‌కు చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ గుంటిపల్లి మధుసూదన్‌రావు, సత్యవతి దంపతులు రూ.3,11,116కు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి కలశంను రూ.46,116కు శ్రీకాంత్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర వినోద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు టి.మణిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎస్.జైపాల్‌రెడ్డి, ఇతర సభ్యులు, మధుసూదన్‌రావు కుమారులు అఖిల్ సాయి, రాహుల్‌సాయి, కాలనీవాసులు పాల్గొన్నారు.



గుర్రంగూడ జీబీఆర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో లంబోదరుడి పూజలో పాల్గొన్న కాలనీ మహిళలు

జీబీఆర్‌కాలనీలో ప్రత్యేక పూజలు

సరూర్‌నగర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): గుర్రంగూడ జీబీఆర్‌కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి కాలనీవాసులు ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



కొత్తపేట చౌరస్తాలో స్వాగత వేదికపై నుంచి గణనాథులకు స్వాగతం పలుకుతున్న పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి తదితరులు



హిమపురికాలనీ గణనాథుడిని దర్శించుకుంటున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను సన్మానిస్తున్న రవికిరణ్ చారి, సత్యనారాయణ తదితరులు



నిమజ్జనోత్సవ ఊరేగింపులో నృత్యం చేస్తున్న యువత

బై..బై.. గణేశా..!

కోలాహలం నడుమ తల్లి ఒడికి చేరిన పార్వతీ పుత్రుడు.. జనసంద్రమైన మినీ ట్యాంక్‌బండ్

భక్తుల కేరింతలు.. నృత్యాలతో తరలిన గణనాథులు.. ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు

దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, చంపాపేట, సైదాబాద్, కొత్తపేట, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్: సెప్టెంబరు6 (ఆంధ్రజ్యోతి): నవరాత్రులు భక్తులచే విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుని విగ్రహాలు సామూహిక నిమజ్జనం రోజు శనివారం సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్‌పైకి తరలిరావడంతో ఆ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది.

పది రోజుల పాటు పార్వతీ తనయునికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు చివరిగా అనంతచతుర్దశి రోజు భక్తుల కోలాహలం నడుమ గంగమ్మ ఒడికి చేర్చారు. జై...జై గణేశా...జై కొడతా గణేశా...అంటూ పూజలు నిర్వహించిన మండప నిర్వాహకులు బై..బై...గణేశా అంటూ ఏకదంతుని విగ్రహాలను మినీట్యాంక్‌బండ్‌లో నిమజ్జనానికి తరలించారు. వేలాది సంఖ్యలో నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాలను తిలకించేందుకు కుటుంబ సమేతంగా భక్తులు మినీట్యాంక్ బండ్‌కు తరలిరావడంతో చెరువుకట్ట ప్రాంతం భక్తులతో నిండిపోయింది.

లంబోదరుని నిమజ్జన కార్యక్రమం సాయంత్రం 5గంటల నుంచి ఒక్కసారిగా ఊపందుకుంది. అదే రీతిలో తిలకించేందుకు వచ్చిన భక్తుల సంఖ్య కూడ ఒక్కసారిగా పెరగడంతో ఆ ప్రాంతమంత ఏకదంతుని నామస్మరణతో మార్మోగింది. సాయంత్రం 5.30 గంటల నుంచి ఒక్కసారిగా భక్తులు మినీ ట్యాంక్‌బండ్‌పైకి తరలిరావడంతో అప్పటి నుంచి చెరువుకట్ట ప్రాంతమంతా కిటకిటలాడింది.



మినీట్యాంక్‌బండ్‌లో ఏకదంతుని నిమజ్జనం



అల్మాస్‌గూడలో ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



భక్తులతో కిటకిటలాడుతున్న మినీట్యాంక్‌బండ్



ఏకదంతుని విగ్రహాన్ని నెత్తిన పెట్టుకుని నిమజ్జనానికి తీసుకువస్తున్న చిన్నారులు



గడ్డిఅన్నారంలోని సాయిరాం కలెక్షన్స్ అధినేత ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి



చంపాపేటలో నిర్వహించి గణనాథుని శోభాయాత్రలో డోలు ప్రదర్శనలో ఒగ్గు కళాకారులు



గడ్డిఅన్నారం గౌడ బస్తీలో 27 అడుగుల ఎత్తైన భారీ గణనాథుని లడ్డూను రూ.2.20లక్షలకు దక్కించుకున్న ముసారాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్



మీర్‌పేట్‌లో నెలకొల్పిన గణేశుడి వద్ద పాల్గొన్న మహిళా భక్తులు



న్యూ నాగోల్ కాలనీ గణేశా లడ్డూను రూ 5.50 లక్షలకు దక్కించుకున్న అనంతుల ముత్యంరెడ్డి





తుర్కయంజాల్ మాసబ్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం వేడుకలను ప్రారంభిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి



మన్సూరాబాద్ పెద్దచెరువు కొలను వద్ద భక్తులకు భోజనం వడ్డిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, తదితరులు



బడంగ్‌పేట్‌లో వినాయకుడి లడ్డూను రూ.7.50లక్షలకు సొంతం చేసుకున్న గౌర సత్తయ్య అండ్ సన్స్



కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో పూజలు చేస్తున్న బాలాపూర్ లడ్డూ గ్రహీత లింగాల దశరథ్‌గౌడ్

ఆలయంలో బాలాపూర్ లడ్డూ గ్రహీత పూజలు

చంపాపేట, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో శనివారం బాలాపూర్‌లో వినాయకుని లడ్డూను రూ.35 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్న కర్మన్‌ఘాట్ విలేజ్‌కు చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు (రియల్టర్) లింగాల దశరథ్‌గౌడ్ శ్రీ గణపతి, శ్రీ ధ్యానాంజనేయస్వామి సన్నిధిలో పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ లడ్డూను శ్రీ ధ్యానాంజనేయస్వామి పాదాల చెంత ఉంచి అర్చకులు పూజలు చేశారు. దశరథ్‌గౌడ్ మాట్లాడుతూ బాలాపూర్ వినాయకుని లడ్డూను దక్కించుకునేందుకు గత ఐదు సంవత్సరాల నుంచి ప్రయత్నిస్తున్నట్లు, ఆరోసారి శ్రీ హరిహరక్షేత్ర అయ్యప్ప స్వామి, శ్రీ ధ్యానాంజనేయస్వామి, గణపతి కృపతో లడ్డూను పొందడం సంతోషంగా ఉందన్నారు. తనకు స్వామి ప్రసాదించిన లడ్డూను బంధువులు, స్నేహితులు, కాలనీల ప్రజలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



హనుమాన్ దేవస్థానంలో గాయకుడు నర్సిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ ధర్మకర్త రవీందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

హనుమాన్ ఆలయంలో నల్గొండ గద్దర్ పూజలు

చంపాపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానాన్ని శనివారం నల్గొండ గద్దర్, గాయకుడు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ధ్యానాంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు నర్సిరెడ్డికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి స్వామి వారి ప్రసాదాలను అందించారు. ఆలయ ధర్మకర్త ఎనుముల రవీందర్‌రెడ్డి నర్సిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఎనుముల రమీందర్‌రెడ్డి, తోకటి కిరణ్‌కుమార్, సంతోష్‌కుమార్, ఆలయ సిబ్బంది వెంకటయ్య, ప్రసాద్, అర్చకులు తదితరులు ఉన్నారు.

మద్యం డోర్ డెలివరీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలు బంద్ అయిన తర్వాత ఆన్‌లైన్‌లో మద్యం విక్రయాలు చేస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ ఎస్టీఎఫ్ సిబ్బంది అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి 50 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. హయత్‌నగర్‌కు చెందిన వడ్డం కరుణ అనే వ్యక్తి ఏ టూ జడ్ ఆన్‌లైన్ సర్వీస్ పేరుతో మందుబాబులను చేర్చుకొని వాట్సప్ గ్రూపును నిర్వహిస్తున్నాడు.

కస్టమర్లకు అవసరమైన మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి, ఇంట్లో నిల్వ చేస్తున్నాడు.



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో నిందితుడు

వైన్ షాపులు బంద్ అయిన తర్వాత మందు విక్రయాలు ప్రారంభిస్తాడు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చిన వారికి డెలివరీ, పెట్రోల్ చార్జీలు ఎక్కువ తీసుకొని ఇంటి వద్దకు వెళ్లి మరీ మద్యం బాటిళ్లు డెలివరీ చేస్తున్నాడు. అతడి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎక్సైజ్ బృందం వనస్థలిపురంలోని కమల్‌నగర్ బాబు కాంప్లెక్స్ ప్రాంతంలోని అతడి ఇంటిపై దాడి చేశారు.

నిందితుడు గడ్డం కరుణను అరెస్ట్ చేసి, 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.



మహేష్‌కుమార్ గౌడ్‌ని సన్మానిస్తున్న ముత్తినేని వీరయ్య

మహేష్‌కుమార్ గౌడ్‌కు సత్కారం

ఓల్డ్‌మలక్‌పేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం ఆయన నివాసంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహేష్‌గౌడ్ సూచించినట్లు తెలిపారు. దివ్యాంగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని టీపీసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



ఓనమ్ వేడుకలను విచ్చేసిన ఏసీపీ కృష్ణయ్య, ఉప్పల శ్రీనివాస్ గుప్తాలను సన్మానిస్తున్న ఆస్పత్రి ఎండీ శిగ విజయ్‌కుమార్

మలయాళీయుల ఐక్యతకు ప్రతీక ఓనమ్

మన్సూరాబాద్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మలయాళీయులకు అత్యంత ప్రీతికరమైన ఓనం పండుగ వారి సౌభాగ్యం, సౌభ్రాతృత్వం, ముఖ్యంగా ఐక్యతకు ప్రతీక అని ఎల్బీనగర్ ఏసీపీ ఎ.కృష్ణయ్య, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు అన్నారు. కేరళ రాష్ట్రం మలయాళీయుల అతి పెద్ద పండుగ అయిన ఓనమ్ పర్వదిన వేడుకలను నాగోల్‌లోని సుప్రజా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు ఆస్పత్రి ఎండీ శిగ విజయ్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏసీపీ కృష్ణయ్య, ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు మాట్లాడుతూ ఆస్పత్రిలో అధికంగా మలయాళీ ఉద్యోగులు, సిబ్బంది ఉండటంతో వారి సాంప్రదాయాన్ని గౌరవిస్తూ ఓనమ్ నిర్వహించడం పట్ల ఆస్పత్రి ఎండీ విజయ్‌కుమార్‌ను అభినందించారు. ఇందులో భాగంగా మలయాళీ ఉద్యోగినులు, నర్సులు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న, బీసీ కమిషనర్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి, ఆస్పత్రికి చెందిన మళయాలీ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

కొత్తపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అన్ని రకాల పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8వ తేదీన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎంఆర్‌పీఎస్ చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీనియర్ నాయకుడు కొమ్ము రాజశేఖర్ పిలుపునిచ్చారు. కొత్తపేటలో దివ్యాంగులకు చేయూత సమావేశం నిర్వహించారు. సమావేశంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల సమస్యలను పరిష్కరించడానికి ఎంఆర్‌పీఎస్ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు మొండికత్తి పరశురాములు, ధర్మారపు అశోక్, ఇనుగు నాగరాజ్, చంటిరవి, విహెచ్‌పీఎస్ నాయకులు చిత్తలూరి వేణుగౌడ్, బర్పటి ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్‌పీఎస్ సమావేశంలో పాల్గొన్న దివ్యాంగులు, ఇతరులు



సరూర్‌నగర్ కట్టపై గణేశ్ నిమజ్జనోత్సవంలో భక్తజనులు



సరూర్‌నగర్ కట్టపై గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఫొటోలు తీస్తున్న భక్తులు

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రాచకొండ సీపీ చికిత్స



ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేయిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాలాపూర్ గణేశుడిని దర్శించుకోవడానికి ఒక జంట టూ వీలర్ మీద వెళ్తుండగా మల్లాపూర్ ఆర్‌సీఐ వద్ద వాహనం అదుపు తప్పి కిందపడిపోయారు. దీంతో వారికి గాయాలు కాగా అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు వారిని గమనించి వెంటనే వాహనాన్ని నిలిపివేసి సిబ్బంది చేత ప్రథమ చికిత్స చేయించారు. నిమజ్జనోత్సవం బిజీ సమయంలోనూ స్వయంగా కమిషనర్ వారికి ప్రథమ చికిత్స చేయిం చి క్షేమంగా వారు వెళ్లేవరకు చొరవ చూపడంపై స్థానికులు సీపీపై ప్రశంసలు కురిపించారు.

నిమజ్జనం ప్రక్రియను పర్యవేక్షించిన రాచకొండ సీపీ

బాలాపూర్ గణేష్ నిమజ్జనం ప్రక్రియను రాచకొండ సీపీ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం పోలీసు ఉన్నతాధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. సీపీతో పాటు పలువురు డీసీపీలు ఉండి నిమజ్జనం ఊరేగింపు పర్యవేక్షించారు. బాలాపూర్ నుంచి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా మీదుగా చార్మినార్ వైపు వెళ్లేలా రూట్ మాప్‌ను సిద్ధం చేసి, స్వయంగా ఊరేగింపు ప్రశాంతంగా సాగేలా పర్యవేక్షించారు.